



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



గోదాదేవికి లక్షగాజుల ఉత్సవం 3లో

## రేపు కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**దుద్యాల, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 21న కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని హకీంపేట్ ఎడ్యుకేషనల్ హబ్‌కు సిఎం చేరుకుంటారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. విద్యా సంస్థలు, వైద్య కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మౌలిక సదుపాయాల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆదివారం కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డిఎస్పీ శ్రీనివాస్, పలువురు పోలీసు అధికారులు, ఎస్ఐలు హకీంపేట్ ఎడ్యుకేషనల్ హబ్‌లో సమావేశం నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, వేదిక, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమీక్ష సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌లోని తన నివాసంలో బస చేయనున్నారు. అదే రాత్రి స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు సమాచారం. >>2



● సిఎం మార్క్

# హైవేలకు కొత్త హంగులు

హామ్‌తో మారనున్న వికారాబాద్ జిల్లా రోడ్ల రూపురేఖలు

★రూ.900 కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర విస్తరణ
★40:60 రేషియోతో పీపీపీ విధానం
★కాంట్రాక్టర్ల చేతుల్లోనే పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు
★సింగిల్ రోడ్లన్నీ ఇక మల్టీలేన్లుగా మార్పు
★ఎన్నికల లోపే పూర్తి చేయాలని సిఎం పట్టుదల
★స్థానిక కాంట్రాక్టర్ల లొసుగులు దాటుకుని సాగడమే సవాల్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో రవాణా రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కించేందుకు ప్రభుత్వం భారీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. తెలంగాణ వ్యాప్తంగా చేపడుతున్న రూ. 13 వేల కోట్ల భారీ రహదారుల విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాకు రూ. 900 కోట్లు కేటాయించారు. సుమారు వెయ్యి కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బి రహదారులను పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్షిప్ కింద హైబ్రీడ్ యాన్యుటీ మోడల్ పద్ధతిలో నిర్మించనున్నారు. 1,000 కిలోమీటర్ల రోడ్లను వేగంగా, నాణ్యతతో నిర్మించడమే ఈ ప్రాజెక్ట్ సంకల్పం. సింగిల్ రోడ్లను మల్టీలేన్లుగా మార్చి ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల లోపు పనులు పూర్తి కావాలనే సర్కార్ పట్టుదలతో ఉండగా..ఇటీవల మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన కూడా చేశారు. అయితే కాంట్రాక్టర్ల సమస్యలు సవాలుగా మారే ప్రమాదంతోపాటు జిల్లాలో టోల్ గేట్ల భారం కూడా తప్పేలా కనిపించడం లేదు.

**హామ్ అంటే..** ఇది పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్షిప్ విధానంలో సాగు తుంది. రోడ్డు నిర్మాణ వ్యయంలో 40 శాతం ప్రభుత్వం వాయిదాల రూపంలో చెల్లిస్తే, మిగి లిన 60 శాతం నిధులను కాంట్రాక్టరే స్వయం గా పెట్టుబడి పెట్టాలి.

**నిర్వహణ బాధ్యత:** రోడ్డు పూర్త యిన తర్వాత 5 నుంచి 10 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్దే ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ఏటా నిర్ణీత మొత్తాన్ని చెల్లిస్తుంది.

**ప్రయోజనాలు:** ఈ పద్ధతి వల్ల పనులు వేగంగా పూర్తవుతాయి, నాణ్యత పెరిగి రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి.

**కనెక్టివిటీ:** గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాలకు మరియు నేషనల్ హైవేలకు ఈ రోడ్లను అనుసంధానం చేస్తారు. సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా, డబుల్ రోడ్లను మూడు లేదా నాలుగు లేన్ల రోడ్లుగా విస్తరించి రవాణా వ్యవస్థను, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం.

**కీలక సెగ్మెంట్‌లు** రూ. 900 కోట్ల నిధులలో కొడంగల్, తాండూరు నియోజక వర్గాలకు ఎక్కువగా ఖర్చు చేయనున్నారు.

**కాంట్రాక్టర్ల సమస్య :** గత 20 ఏళ్లగా స్థానిక కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకుని, బిల్లులు సకాలంలో రాక పోతే పనులను మధ్యలోనే నిలిపి వేస్తున్నారు. ప్రస్తుత డిమాండ్: హామ్ పనులను దూర ప్రాంతాల బడా కాంట్రాక్టర్లకు అప్పగించాలని స్థాని కులు కోరుతున్నారు.

**ఎన్నికలనాటికి పూర్తయ్యేనా?:** శాసనసభ ఎన్నికల నాటికల్లా పను లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తుండగా, పనులు ఆగితే ఎన్నికల ఫలితాలపై ప్రభావం పడు తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**టోల్ గేట్ల భారం :** పీపీపీ పద్ధతిన రోడ్లు నిర్మిస్తున్నందున తాండూరు నుంచి హైదరాబాద్, సంగారెడ్డి, అప్పా జంక్షన్–మన్నెగూడ మార్గాలలో ఓ టోల్ గేట్ రావచ్చు.

→ ఓటు బ్యాంకు రాజకీయం ←

# విస్తరణకు శాపం

✦వృథా అయిన రూ.37 కోట్ల నిధులు ✦33 ఫీట్ల విస్తరణను 22 ఫీట్లకే పరిమితం ✦రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ఆర్అండ్‌బి నిర్వాకం ✦సొంత శాఖల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోని మున్సిపల్, పోలీస్ యంత్రాంగం ✦బాధ్యతారాహిత్య పార్కింగ్‌లతో నిలిచిపోతున్న భారీ వాహనాలు ✦కాలినడకన వెళ్లేందుకూ బాటసారుల అవస్థలు ✦ఆక్రమణదారులపై చర్యలకు స్థానికుల డిమాండ్

**ఆమనగల్లు, జులై19, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రహదారులను అభివృద్ధి చేస్తోంది. అయితే, కొందరు వీధి వ్యాపారుల బాధ్యతారాహిత్యం, అడ్డగోలు ఆక్రమణల కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు చివరికి బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయి. స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఈ ఆక్రమణలు రోజురోజుకు రెట్టింపవుతున్నాయి. దీనివల్ల ప్రధాన రహదారులు మరింత ఇరుకుగా మారి ప్రయాణాలకు తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. ఆమనగల్లు పట్టణం చుట్టుపక్కల ఉన్న కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల ప్రజలకు ముఖ్య వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతోంది. నిత్యం వేల సంఖ్యలో జనం వచ్చే ఈ పట్టణంలోని హైదరాబాద్–శ్రీశైలం హైవే, మాడ్గుల షాద్‌నగర్ రోడ్లు ఎప్పుడూ రద్దీగా ఉంటాయి. ముఖ్యంగా రాజీవ్ చౌరస్తా నాలుగు దిక్కుల వాహనాలతో నిరంతరం బిజీగా ఉంటుంది. గతంలో హైదరాబాద్ – శ్రీశైలం రోడ్డు విస్తరణకు ఆక్రమణలు తొలగించినప్పటికీ, కాలక్రమేణా మాడ్గుల–షాద్‌నగర్ రోడ్డుపై కూడా ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్యను నివారించడానికి సెంట్రల్ రోడ్డు డెవలప్‌మెంట్ ఫండ్ (సీఆర్డీఎఫ్) ద్వారా రూ.37 కోట్ల భారీ నిధులతో మాడ్గుల–షాద్‌నగర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కానీ, ఈ విస్తరణ తీవ్ర లోపభూయిష్టంగా జరిగింది. నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా 33 ఫీట్ల మేర విస్తరణ చేపట్టాల్సి ఉండగా, నాటి పాలకులు, రాజకీయ నాయకుల ఓటు బ్యాంకు ఒత్తిళ్లకు లొంగిపోయిన ఆర్అండ్‌బి అధికారులు ఆ విస్తరణను కేవలం 22 ఫీట్లకే పరిమితం చేసి చేతులు దులుపుకున్నారు. ఫలితంగా, పేరుకు పెద్ద రోడ్డుగా కనిపిస్తున్నా, ఇష్టానుసారంగా మారిన ఆక్రమణలు, అడ్డగోలు పార్కింగ్‌ల వల్ల అది మరింత చిన్నదిగా మారిపోయింది. ఈ బాధ్యతారాహిత్య పార్కింగ్‌ల వల్ల ఆర్టీసీ బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు నిత్యం ట్రాఫిక్ జామ్‌లలో ఇరుక్కుపోతుండగా, కనీసం నడవడానికి కూడా స్థలం లేక బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బి, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్ శాఖల అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమవ్వడం వల్లే ఈ సమస్య ఇంత తీవ్ర రూపం దాల్చిందని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తమ శాఖల స్థలాలు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆక్రమణదారులపై అధికారులు ఇకనైనా కొరడా ఝుళిపించాలని స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.



ఆమనగల్లులో రహదారిని కబ్జా చేసిన చిరువ్యాపారులు



ప్రధాన రహదారి పక్కన నిలిపిన ద్విచక్రవాహనాలు



వానలు కురవాలని గొటపల్లి గ్రామంలో ఈద్గా వద్ద, కొడంగల్‌లోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

# వరుణదేవా కరుణ కురిపించవా..

### కరువు రక్కసి వీడాలని ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

**పెద్దేముల్/కొడంగల్:** ప్రస్తుత సీజన్‌లో సకాలంలో వర్షాలు కురవక తాగు, సాగు నీటికి తీవ్ర కష్టతరమవుతున్న నేపథ్యంలో, కరువు పరిస్థితులు వీడి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు భక్తిభావంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దేముల్ మండలం గొటపల్లి గ్రామంలో ఆదివారం భక్తిభావం, మతసామరస్యం ఉట్టిపడేలా ముస్లింలు ఈద్గాలో ఏకమయ్యారు. గ్రామ సర్పంచ్ మహ్మద్ సలాం, ఈద్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా ఈద్గా వద్ద అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. సకాలంలో వర్షాలు కురిసి దేశానికి వెన్నెముక అయిన రైతాంగం బాగుండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని వేడుకున్నారు. మతాలు వేరైనా మానవత్వం ఒకటే.. అని చాటుతూ గొట్లపల్లి ముస్లిం సోదరులు చూపిన ఐకమత్యం అందరినీ ఆకట్టుకుంది. వరుణదేవా కాపాడవా.. కరుణించి మమ్ము ఆదుకోవా.. అంటూ గ్రామస్థులు సైతం తమ ఆవేదనను వ్యక్తంచేస్తూ ప్రార్థించారు. మరోవైపు కొడంగల్ నియోజకవర్గంలో కూడా సకాలంలో వర్షాలు కురవాలని ముస్లింలు ఉమ్మడిగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక నమాజ్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులు దేశం నుండి తొలగిపోవాలని భగవంతుడిని వేడుకున్నారు. కేవలం మనుషులకే కాకుండా, నోరులేని సామాన్య పశుపక్ష్యాదుల దాహం తీరాలని, అందుకోసం సమృద్ధిగా వర్షాలు పడి ఊళ్లలోని చెరువులు, కుంటలు జలకళతో నిండాలని ఆకాంక్షి ంచారు. వర్షాల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో కొడంగల్ ముస్లింలతో పాటు ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ముస్లింలు సైతం తరలివచ్చి పాల్గొని ప్రార్థనలు చేశారు.

### రైతులతో రాజకీయం

# మానుకోండి

-వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది
-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, జులై19, ప్రభాతవార్త :** రాజకీయ పార్టీల నాయకుల మాటలు విన్ని రైతులు మోస పోవద్దని రైతులకు అన్ని విధంగా ప్రభుత్వం అండగా ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మాట్లాడుతూ...బహదూర్ గూడ భూముల విషయంలో సిఎం రేవంత్ రెడ్డి మూడు నెలల ముందే రైతలతో మాట్లాడారు. తర్వాత గ్రామ రైతులతో కలెక్టర్‌తో పాటు తాము మాట్లాడా మని మొత్తం 13వందల ఎకరాలు భూమికి ఆరు వందల ఎకరాలకు పట్టాలు >>2



షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్థూపం శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ కోదండరెడ్డి తదితరులు

# పాలనలోనూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి

అమరవీరుల స్థూపం ఆవిష్కరణ సభలో మంత్రి జూపల్లి..
ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కోసం 20 ఎకరాలు కేటాయిస్తాం : ఎమ్మెల్యే శంకర్..

**షాద్‌నగర్, జులై 19, ప్రభాతవార్త :** తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు పూర్తిగా సాకారమైనప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినవారమవుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులు పవిత్రమైన త్యాగం చేశారని, వారు సాధించాలనుకున్న లక్ష్యాలను పాలకులుగా మనం అమలు చేసినప్పుడే వారి త్యాగాలకు అర్థం ఉంటుందని మంత్రి అన్నారు. శ్రీకాంతాచారి ఆత్మాహుతి తర్వాత తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమై జాతీయ స్థాయికి చేరుకుందని గుర్తు చేశారు. ప్రపంచం మెచ్చిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పాలనలోనూ ప్రతిబింబించేలా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ కోసం పెట్టుకున్న ఆశయాలు నెరవేరే వరకు ప్రతి ఒక్కరూ తమ >>3

### ఎల్ఐసి ఏజెంట్ల ఫెడరేషన్‌కు

# సొంత భవనం

ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వానికి నివేదిస్తా
టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

**శామీర్‌పేట, జులై 19, ప్రభాతవార్త :** లైఫ్ ఇన్సురెన్సు బలోపేతానికి ఏజెంట్లే (ఫిల్లర్స్) మూలస్థంభాలు అని, సాదారణ ప్రజల పెట్టుబడికి రక్షణ, భద్రత కల్పిస్తుందని, లియాఫి సికింద్రాబాద్ డివిజన్ సంఘానికి స్వంత భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేస్తే ప్రభుత్వానికి నివేదిస్తానని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల సిఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో లైఫ్ ఇన్సురెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆర్ ఇండియా–1964 సికింద్రాబాద్ డివిజన్ జనరల్ బాడీ మీటింగ్, ఎన్నికల కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్ లియాఫి జాతీయ నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆ తరువాత డివిజన్ అధ్యక్షులు పి.రామ స్వామి ఆధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 1964లో ఎల్ఐసి ఆవిర్భవించినట్లు 5కోట్ల రూపాయల మూలధనంతో ప్రారంభమై




ఎల్ఐసి లియాఫి సికింద్రాబాద్ డివిజన్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్

ప్రస్తుతం 60వేల లక్షల కోట్లకు (ఆస్థికి) చేరిందని అన్నారు. ఎల్ ఐసి బలోపేతానికి ఏజెంట్లు కీలకమని అన్నారు. ఎల్ఐసిలో పెట్టుబడి పెడితే భద్రత, రక్షణగా ఉంటుందన్నారు. అయితే తాను ఎల్ఐసిలో పెట్టు బడి పెడితే 28 లక్షలు వచ్చినట్లు, సాదారణ ప్రజలకు కూడ ఉపయోగంగ ఉంటుందన్నారు. సికింద్రాబాద్ డివిజన్ లియాఫి సంఘానికి పక్కా భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఇస్తే తాను ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన అన్నారు. సికింద్రాబాద్ డివిజన్ లైఫ్ ఇన్సురెన్సు ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా–1964 (లియాఫి)కు పూర్తి సహకారం ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆ తరువాత టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌ను డివిజన్ కమిటీ వారు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆ తరువాత డివిజన్ కమిటీ నివేదికను కార్యదర్శి డి.సునీల్‌కుమార్ నివేదించారు. >>2

# నోటరీ ప్లాట్ల పేరుతో నిరుపేదలకు వల

◗రూ.లక్షల వసూలు ◗రాత్రికి రాత్రే ఇల్లు అమ్మి పరారైన కేటుగాడు

**జవహర్‌నగర్, జులై 19:** జవహర్నగర్ పరిధిలోని పలు కాలనీలలో నోటరీ ప్లాట్ల పేరుతో పలువురు నిరుపేద కుటుంబాలను మోసం చేసిన విస్తుపోయే ఘటన వెలుగుచూసింది. సుక్కమ్మకుంట ప్రాంతానికి చెందిన కె. వెంకటేష్ అనే వ్యక్తి హైదరాబాద్‌కు సమీపంలో తక్కువ ధరకే ప్లాట్లు ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో నగరానికి దగ్గరగా ఇల్లు కట్టుకోవచ్చనే ఆశతో కార్మికులు, ఇళ్లల్లో పనులు చేసుకునే మహిళలు, రోజువారీ కూలీలు తాము ఎంతో కష్టపడి దాచుకున్న లక్షల రూపాయల సొమ్మును వెంకటేష్‌కు చెల్లించారు. డబ్బులు చెల్లించిన అనంతరం తమకు ప్లాట్ల స్థలాలు చూపించాలని బాధితులు కోరగా, చూపిస్తానంటూ వెంకటేష్ రోజులు వెళ్లదీశాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు పెట్టారు.



నోటరీ పత్రాలను చూపిస్తున్న బాధితులు

పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆ సమయంలో వెంకటేష్ స్పందిస్తూ... తాను తన సొంత ఇంటిని అమ్మకానికి పెట్టానని, ఆ డబ్బులు రాగానే అందరి సొమ్మును పైసా వదలకుండా తిరిగి చెల్లిస్తానని నమ్మబలికాడు. తీరా ఆదివారం ఉదయం బాధితులంతా కలిసి వెంకటేష్ ఇంటి వద్దకు వెళ్లి చూడగా ఇల్లు తాళం వేసి ఉంది.

చుట్టుపక్కల వారిని ఆరా తీయగా, వెంకటేష్ తన సొంత ఇంటిని రహస్యంగా విక్రయించి, కుటుంబ సభ్యులతో కలిసి రాత్రికి రాత్రే అక్కడి నుంచి మకాం మార్చేసినట్లు తెలిసి బాధితులు హతాశ యులయ్యారు. తాము మోసపోయామని గ్రహించిన నిరుపేదలంతా వెంకటేష్ ఇంటి వద్దకు చేరుకుని లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని తమ కష్టార్జితాన్ని నమ్మించి నట్టేట ముంచిన వెంకటేష్‌ను వెంటనే గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ డబ్బును తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడుకుంటున్నారు.



ఘట్‌కేసర్ ఔటర్ జంక్షన్ పరిధిలో యంనంపేట్ వద్ద అభివృద్ధికి నోచుకోని ఓఆర్ఆర్ అప్రోచ్

# అధ్వానంగా ఔటర్ లింక్ రోడ్డు!

**ఘట్‌కేసర్ రూరల్, జులై 19, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్ ప్రారంభమయి సంవత్సరాలు గడుస్తున్నా సబ్ రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదు. పోచారం డివిజన్ పరిధిలోని యంనంపేట్ శ్రీ నిధి యూనివర్సిటీ నుండి అవుటర్ రింగ్ రోడ్డు కలిపే రోడ్డు సంవత్సరాలుగా బీటీ రోడ్డుగా అభివృద్ధి చెందలేదు. ఇంకా దుమ్ము ధూళితో ఉన్న కంకర రోడ్డు మాత్రమే దర్శనమిస్తుంది. ఈ రోడ్డు ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కార్లు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలంలో దుమ్ముధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ జంక్షన్ మీదుగా కీసర, శామీర్‌పేట్, మేడ్చల్ పట్టణాలకు వాహనదారులు ఈ రోడ్డులో ప్రయాణిస్తారు. అవుటర్ రింగ్‌రోడ్డుమో బహుచక్కగా ఉంటుంది. సబ్‌రోడ్డు మాత్రం ఇంకా అభివృద్ధికి నోచుకోకపోవడం వాహనదారులను విస్మయానికి గురిచేస్తుంది. ఇకనైనా సబంధింత అధికారులు స్పందించి యంనంపేట్ మీదుగా అవుటర్‌ను కలిపే సబ్‌రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

## ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా రంగరాజు

**మోమిన్‌పేట్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యునిగా కాకి రంగరాజును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామకం చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యునిగా ఎన్నికైన రంగరాజును సురేష్ మరియు రాజులు కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యునిగా వికారాబాద్ జిల్లాకు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన తమ మిత్రుడు రంగరాజును నియమించడం ఒక శుభపరిణామంగా భావిస్తున్నట్లు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



రంగరాజును సన్మానిస్తున్న దృశ్యం

## రైతులతో రాజకీయం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని ఇకో ఆరు వందల ఎకరాలకు సంబందించిన దానిలో రైతులకు ఐదు వందల గజాలు ఇస్తామని చెప్పగా మరింత ఎక్కువ అడిగి వెళ్లారని మళ్లీ కలెక్టర్‌తో రైతులు కూర్చుని ఒప్పకోవడం జరిగిందని అన్నారు. అనాటి సిఎంలు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, కెసిఆర్‌తోపాటు అందరిని రైతులకు పట్టాలు ఇవ్వాలని అడగడం జరిగిందని కానీ ఎవ్వరూ కూడా ఇవ్వలేదని ఇప్పుడు ఈ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని ప్రతి రైతుకు 6 వందల గాజాల ఇవ్వడానికి ఒకే చేయడం జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెటిఆర్‌ను అడిగిన ప్రభుత్వ భూమి అన్ని దానిలో మనం ఎం చేయలేనమని అన్నాడని ఈరోజు రాజకీయం చేస్తున్నారని అంత అయిపోయాక ఇప్పుడు మళ్లి బిజెపి, బిఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని వాళ్ల మాటలు నమ్మి మోసం పోవద్దని రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బరోసా కల్పించారు.



సిఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

## రేపు కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మరుసటి రోజు ఉదయం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ఇనుమరేటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో ముఖ్యమంత్రి నేరుగా సంభాషించనున్నారు. ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించడంతో పాటు కార్యక్రమం విజయవంతం కోసం అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కూడా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకునే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గంలో రాజకీయ, అధికార వర్గాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## ఎల్ఐసి ఏజెంట్ల ఫెడరేషన్‌కు సొంత భవనం

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ డివిజన్ కింద 23బ్రాంచ్‌లు, 14శాటిలైట్ ఆఫీస్‌లు ఉన్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ అతిపెద్ద డివిజన్ అని దీనికి 15వేల మంది ఏజెంట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ డివిజన్ కింద సికింద్రాబాద్‌తో పాటు రంగారెడ్డి, మెదక్, నల్గొండ, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధి ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ఐసిని బలోపేతం చేయాలని, కమిటీని పటిష్టం చేయాలని, ఇప్పటి వరకు కమిటీ పాలకవర్గం చేపట్టిన పనితీరును వివరించారు. ఈ సమావేశం తరువాత సికింద్రాబాద్ డివిజన్‌కు కొత్త కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు. లియాఫి సికింద్రాబాద్ డివిజన్ కమిటీ నూతన అధ్యక్షులుగా పి.రామస్వామి మరోసారి ఎన్నికైనట్లు తెలిపారు. కమిటీ కార్యదర్శిగా గోవిందరెడ్డి, కోశాధికారిగా భాస్కర్‌లు ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి, ఎల్ఐసి (లియాఫి) జాతీయ, జోనల్, డివిజన్ నాయకులు ఎస్‌బి శ్రీనివాస్‌చారి, ఎస్.శ్రీనివాస్, బి.శ్రీరామ్, హేమలత, బిఎన్ చారి, జె.కృష్ణారెడ్డి, కె.రమణారెడ్డి, ఎస్‌డిఎం ప్రభాత్‌కుమార్ సాహూ, ఎం.ప్రసాద్‌రావు, తిరుమలగిరి సెక్రటరీ శ్రీనివాస్, ప్రసిడెంట్ వెంకట్‌రెడ్డి, డివిజన్ పరిధిలోని ఏజెంట్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎంఆర్‌లో జరిగిన సమావేశానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కంటం కృష్ణారెడ్డి, పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**చేవెళ్ల, జులై 19, ప్రభాతవార్త :** న్యాలట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా పామెన ఆకాష్ (సన్నీ), ఉపాధ్యక్షుడుగా గోపనీ సందీప్, సెక్రటరీగా పెద్దనోళ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా తొంటోల్ల యాదయ్య, కోశాధికారిగా ఆలూరి సునీల్ కుమార్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పామెన ఆకాష్ (సన్నీ) మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలు, మిత్రులు, అంబేద్కర్ వాదులు, యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను గ్రామంలో మరింత బలోపేతం చేస్తూ, యువతను ఐక్యం చేసి సామాజిక అభివృద్ధి, విద్యా చైతన్యం, సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం, యువత సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంబేద్కర్ వాదులు, యువజన సంఘ సభ్యులు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**మాడ్గుల, జులై 19, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో సుమారు రూ.3.82 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ భవనాలు, హైమాస్ట్ లైట్లు, విజయ డెయిరీ బీఎంసీ యూనిట్, పాఠశాల భవనం, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభించడంతో పాటు సీసీ రోడ్లు, గ్రంథాలయ భవనం తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉదయం కొలుకులపల్లి గ్రామపంచాయతీలో పర్యటన ప్రారంభించిన ఎమ్మెల్యే సాగర్ హైవే వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అనంతరం హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. రాజీవ్‌నగర్ తండాలో హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నర్సాయిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అక్కడే హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మాడ్గుల గ్రామంలో విజయ డెయిరీ బీఎంసీ నూతన యూనిట్‌ను విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన నూతన భవనాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అప్పారెడ్డిపల్లి, ఆర్కపల్లి, పలుగు తండా గ్రామాల్లో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు నిర్వహించారు. కాశగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చంద్రాయిన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పర్యటనను



మాడ్గులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

ముగించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో మాడ్గుల మండలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు బట్టు అనురాధకిషన్ రెడ్డి, కల్లు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, కొత్త జ్యోతి పాండు గౌడ్, విజయ డైయిరి చెర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, నరసింహ ముదిరాజ్, ఏర్పుల జంగయ్య, ఓంప్రకాష్ రెడ్డి, కొండల్ రెడ్డి, జగ్ పాల్ రెడ్డి, సురేష్, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, ప్రజా సేవలు, విద్యా సదుపాయాల విస్తరణకు ఈ అభివృద్ధి పనులు దోహదపడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప సర్పంచులకు అండగా ఉంటా

**షాబాద్, జులై 19, ప్రభాతవార్త :** ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవిశెపేట ఆంజనేయులు గౌడ్ అన్నారు. షాబాద్ మండల ఉప సర్పంచుల సంఘం సమావేశం ఆదివారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆంజనేయులు గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధిలో ఉప సర్పంచులు కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. అలాగే సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉప సర్పంచుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. షాబాద్ మండల ఉపసర్పంచ్‌ల సంఘం నూతన కమిటీ ఎన్ని షాబాద్ మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా మందుగుల మాణిక్యం, ఉపాధ్యక్షులుగా చాకలి శ్రీశైలం, సంతమొల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా బేగరి యాదగిరి, కోశాధికారిగా వేముల విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శులుగా సిద్దాపురం శివకుమార్, ధోనూరు సక్కుబాయి, కార్యవర్గ సభ్యులుగా దదే రేణుక, మిద్దె హరీష్, బేగరి శెంకరయ్య, సలహాదారుగా బుగ్గ రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతనంగా షాబాద్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఉప సర్పంచుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం ఉప సర్పంచులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘాన్ని బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# కెసిఆర్‌ను భరించలేకే బిఆర్ఎస్‌ను బొందపెట్టారు

### కాంగ్రెస్‌కూ బుద్ధి చెప్పే రోజు వస్తుంది: ఈటల

**శంషాబాద్, జులై19, ప్రభాతవార్త :** సిఎం రేవంత్ రెడ్డి ఎమైనా నిజాం సర్కారు అనుకుంటున్నావా ప్రజలు బుద్దిచెప్పేరోజులు దగ్గర పడ్డాయని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఆదివారం బహదూర్ గూడ్ రైతులను బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఎంపి ఈటల రాజేందర్ పరామర్శించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల మాట్లాడుతూ... మళ్లి 2027లో ఓట్ల కోసం తప్పకుండా వస్తారని అప్పుడు విళ్లు మన ఓట్లు అడగాల్సిందే అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నువ్వు అనుకుంటున్నావు నిజా సర్కార్‌లా మళ్లి నేనే వస్తా నేనే ఉంటానని కాని నీ సర్కార్‌కు పోరపాటున అధికారం ఇచ్చారని మా బహదూర్ గూడ రైతులు అనుకుంటే ని అధికారం ఉండదన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు భూములు, ఇళ్లు వచ్చాయని ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

ఇందిరమ్మ రాజ్యంలో పేదల భూముల లాక్కుంటున్నారని అన్నారు. అనాడు కెసిఆర్ ఇలానే చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బండకేసి కొట్టారని అన్నారు. రైతులకు అండగా ఉంటామని ధైర్యంగా పోరాటం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాలు ఇప్పించాలి:సబిత

**శంషాబాద్, జులై19, ప్రభాతవార్త :** బహదూర్ గూడ రైతులకు అండగా ఉంటామని ఎవ్వరూ కూడా అధైర్య పడోద్దని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బహదూర్ గూడ్ రైతుల రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి కార్తీర్ రెడ్డితో కలిసి మాజీ సబితాఇంద్రారెడ్డి రైతుల పరామర్శించారు. పలువురు రైతులు సబితాఇంద్రారెడ్డి కళ్ల మీద పడి ఆవేదన వ్యక్తం చేశారు. ఎవ్వరు కూడా అధైర్య పడోద్దని బిఆర్ఎస్ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సర్వే చేయించి రైతులకు ఎంత భూమి ఉంది ప్రభుత్వ భూమి ఎంత ఉందని నిర్ధరించడం జరిగిందని రైతులకు పట్టాలు ఇవ్వలని కోరుతూ ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టడం జరిగిందని అధికారులు పట్టాలు ఇవ్వడానికి విళ్లు కాదని చెప్పడం జరిగిందని అంతలోనే పక్క నియోజకవర్గానికి వెళ్లడం జరిగిందని కాని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేయిస్తాడు అన్ని అనుకున్న కానీ ఇంతవరకు కాలేదని ఎన్నికల సమయంలో మాట ఇచ్చిందు కాదని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతులకు పట్టాలు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కొరారు.



## బహదూర్‌గూడ రభసలో 36 మందిపై కేసు నమోదు

**శంషాబాద్ జులై19, ప్రభాతవార్త :** శంషాబాద్ బహదూర్‌గూడ వ్యవహారంలో పలువురిపై శంషాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు. బహదూర్‌గూడలో శనివారం చోటుచేసుకున్న ఉద్రిక్తత నేపథ్యంలో పోలీసులపైకి రైళ్లు, కూర్చిలు, కారం చల్లిన ఘటనలో మహిళా, స్థానిక రైతులపై కేసులు నమోదయ్యాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు మొత్తం 36 మందిపై కేసులు నమోదు చేశారు. పి.కార్తీక్‌రెడ్డి, పి.రాజ్‌భూపాల్, సెవెల్ల మహేందర్, కోలన్ ప్రదీప్‌రెడ్డి తదితర రాజకీయ నేతలపై కేసులు పెట్టారు.

## గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నాం

**ఆమనగల్లు, జులై19, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు మాత్రమే కాదని, అవి విజ్ఞానాన్ని పంచే భాండాగారాలు, యువతకు క్రమశిక్షణ నేర్పే నిలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. గ్రంథాలయాలను సందర్శిస్తే విద్యార్థులు, యువతకు చదివే అలవాటు పెరిగుతుందన్నారు. అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇది వరంలాంటిదని తెలిపారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని స్థానిక సర్పంచ్ న్యాలపట్ల నరేందర్‌రెడ్డి, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్‌తో కలిసి మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మనిషి ఆలోచన విధానాన్ని మారుస్తాయన్నారు. గ్రంథాలయాలకు వచ్చే వారికి సహజంగా క్రమశిక్షణ అలవాటు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలను ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తుందని, పుస్తకాలతోపాటు ఇంటర్‌నెట్, కంప్యూటర్లు, పోటీ పరీక్షల గ్రంథాలు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ప్రజలందరూ గ్రంథాలయాల్లో సభ్యత్వం తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయాల జిల్లా కార్యదర్శి రాణి, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శివలింగం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు .మహేష్, సురేష్ నాయక్, కొండల్ రెడ్డి, రాజు, విజయ్ గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## కూలీ ఖాతాలో రూ.2.23 లక్షలు మాయం

**జూబ్లీహిల్స్, జులై 19, ప్రభాతవార్త :** వాట్సాప్‌లో వచ్చిన నకిలీ ఆర్‌టీఓ చలాన్ సందేశాన్ని నమ్మిన ఓ రోజువారి కూలీ సైబర్ మోసగాళ్ల బారినపడి రూ.2.23 లక్షలకుపైగా నష్టపోయిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్‌పరిధిలో వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం..యూసుఫ్ గూడ శ్రీరాంనగర్‌కు చెందిన సయ్యద్ ఇర్ఫాన్(27) రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు. ఈ నెల 15న అతని వాట్సాప్‌కు ఆర్టీవో చలానా పేరుతో ఓ సందేశం వచ్చింది. ఆ సందేశాన్ని ఓపెన్ చేసిన అనంతరం సైబర్ నేరగాళ్లు అతడి వ్యక్తిగత వివరాలను సేకరించి, అతని పేరుతో అక్రమంగా వ్యక్తిగత రుణాన్ని తీసుకున్నారు.

## బోరు రిపేర్‌తో తాగునీటి సమస్య పరిష్కారం

**తలకొండపల్లి, జులై 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో తాగునీటి బోరు మోటార్ రిపేరు గురి కావడంతో గ్రామ సర్పంచ్ బురుజు పుష్పమ్మ అంజన్ రెడ్డిలు రిపేర్ చేయించి గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చారు. గ్రామంలోని రాయికంటి శేఖర్ ఇంటి వద్ద ఉన్న బోరు మోటర్ రిపేర్ గురి కావడంతో తాగునీటి సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డిలు రిపేర్ గురైన మోటార్ రిపేర్ చేయించి వెంటనే ప్రారంభింప చేసి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్, వార్డు సభ్యులు మహేష్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య

**శంషాబాద్, జులై19, ప్రభాతవార్త :** శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఆత్మహత్య పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. పాలమాకుల గ్రామానికి చెందిన కడావత్ శాంతి (48) కూలీ పనిచేసు కుంటూ జీవన సాగిస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మనస్థాపానికి గురై 15న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకుంది. మంటలను ఆర్పి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




మాట్లాడుతున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

## వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**మొయినాబాద్, జులై 19, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న ఓం శాంతి నిలయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.నరసింహాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, టీపీసీసీ నాయకుడు షాబాద్ దర్శన్ ముఖ్యఅతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వికలాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వికలాంగుల సమస్యలు పట్టించుకోలేదని, వికలాంగుల కార్పొరేషన్ పనితీరు కూడా కనిపించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వికలాంగులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడి జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఏం.సురేష్, ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, పరమేష్, శేఖర్ రెడ్డి, కె.విజయ్ కుమార్, ఈ.సునీత, జంగయ్య, కె.చారి, బి. శేఖర్, రంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలిగూడ బస్సును పునరుద్ధరించండి

**మొయినాబాద్, జులై 19, ప్రభాతవార్త :** మండలం చాకలిగూడ గ్రామానికి బస్సును పునరుద్ధరించాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామ సర్పంచ్ యాదయ్య ఉపసర్పంచ్ కేతిరెడ్డిపల్లి ఇచ్చిన అనితారెడ్డి తదితరులు ఆదివారం మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. దీంతో ఆయన మెహదీపట్నం డిపో మేనేజర్ నాయక్ ఫోన్ చేసి సమస్యను వివరించారు. గతంలో తాను రవాణా శాఖ మంత్రిగా 288 ఎస్ బస్సును చాకలిగూడ కు మెహదీపట్నం నుంచి ప్రారంభించామని కరోనా మహమ్మారి కాలంలో బస్సును నిలిపివేశారని వివరించారు. చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, విద్యార్థులకు, మహిళలకు సౌకర్యవంతంగా ఉండే ఈ బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన ఆదేశించారు. అందుకు స్పందించిన డిపో మేనేజర్ నాయక్ అధికారులను పంపించి సర్వే చేయించి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ వార్డు, సభ్యులు మాజీ జడ్పీ చైర్పర్సన్ సునీత రెడ్డికి సైతం సమస్యలు వివరించారు. వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు అయ్యే ఖర్చు భరిస్తా

**తలకొండపల్లి, జులై 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలో రాంపూర్ గ్రామానికి చెందిన మైనుద్దీన్ కూతురు హీన బేగం చదువుల కోసం రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైల యాదవు ఆర్థిక సాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మైనుద్దీన్ కూతురు ను చదివించుకోలేక పోతుండడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆమె చదువులకు పూర్తిస్థాయి బాధ్యత వహించి చదువుకయ్య ఖర్చులను భరిస్తానని తెలిపి ఆదివారం నాడు అతని కూతురు హీనా బేగం కు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేశారు. చాలా పేదరికంలో ఉన్న మైనుద్దీన్ కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఆదుకోవడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, మత్స్యకార సొసైటీ కార్యదర్శి శేఖర్, నాయకులు రమేష్ మహేష్ శివ తదితరులున్నారు.

## పంచాయతీ సిబ్బంది చికిత్సకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి, జులై 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధి లోని పడకల్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది కురుపయ్య అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డిలు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి వెళ్లి విమర్శించారు. కృపయ్యకు రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన పరామర్శించి ధైర్యం చేరుతారు. వ్యక్తిగతంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రమేష్ జనగానరసింహ గురిగెల నరసింహ గౌడ్ రామస్వామి అంజయ్య బషీర్ నరసింహ తదితరున్నారు అనంతరం పడకల్ గ్రామంలో వాన రాకపోవడంతో కప్పాట పాటతో నిర్వహించిన ర్యాలీ పాల్గొని గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన దేవుడు కరుణించి వర్షాలు రావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం అహంకారపూరిత ధోరణి మార్చుకోవాలి

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** ప్రజాకవి అందెశ్రీ జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్‌పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడ బంధన్ ఫంక్షన్‌హాలులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు-మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డిలతో కలిసి మాట్లాడారు. అందెశ్రీ ఆత్మబంధువు అంటూ కవి పేరుతో తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని జాతి అంటూ అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి తగదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కవిత, హరీష్‌రావులపై అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపన కార్యక్రమంలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తించి అందెశ్రీ ఆత్మకు బాధ కల్గించారని ధ్వజమెత్తారు. సీఎం హోదాలో హుందాగా ఉండాల్సిన రేవంత్‌రెడ్డి చిల్లరమల్లర మాటలతో బూతుపురాణాలు చేస్తూ తన స్థాయిని




మాట్లాడుతున్న బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇంచార్జ్ లక్ష్మారెడ్డి

దిగజార్చుకుంటున్నారని వారు విమర్శించారు. అందెశ్రీ జయంతిలో బీఆర్ఎస్‌పార్టీని కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని సీఎం నోరుపారేసుకున్నారే గాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎంత వరకు అమలు చేశారో చెప్పలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని, యువ వికాసం అమలు కాలేదని, విద్యార్థుల ఫీజుల రియంబర్స్‌మెంట్ చేయలేదని, మహిళలకు నెలకు రూ.2,500 సాయం కాలేదని విమర్శించారు. అధికార అహంకారంతో కళ్లు మూసి కొని సీఎం రేవంత్‌రెడ్డి ఎవ్వరిని లెక్క చేయకుండా దుర్భాషలాడుతున్నారని పేర్కొన్నారు. కుల, మత, జాతులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం బొంద పెడుతా, నరుకుతా అంటూ గంజాయి మొక్క అని మాజీ సీఎం కేసీఆర్‌పై పరుష పదజాలం వినియోగించడం ఆయన స్థాయికి తగదని తన బాషను మార్చుకోవాలని హితవు పలికారు. ఈసమావేశంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియాయానాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, ఆర్‌బిఎస్ జిల్లా మాజీ సభ్యులు చిలుగూరి మంకయ్య, నాయకులు బద్దం జగన్మోహన్‌రెడ్డి, నల్లవెల్లి శేఖర్, బుర్ర వెంకటేశ్, నిరుడి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, వరికుప్పల లింగస్వామి, పల్లె విజయ్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, కుర్ర వేగానంద్, బొంత సుధాకర్, మల్లిఖార్జున్‌రాజు, పవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీకి ఎన్నికైన అధ్యక్షులు జి.సుదాకర్, కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన దృశ్యం

## ఎయిడెడ్ సొసైటీ జిల్లా కార్యవర్గం ఎన్నిక


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 19, ప్రభాతవార్త :** ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీ జిల్లా కార్యవర్గం (బోర్డు ఆఫ్ డైరక్టర్స్)కు ఎన్నికలు నిర్వహించారు. ఆ సొసైటీకి ఎన్నికైన అధ్యక్షులు జి.సుదాకర్‌తో పాటు కార్యవర్గం (డైరక్టర్స్) వారు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాప్రాలో ఉన్న కార్యాలయంలో వారు బాధ్యతలు స్వీకరించారు. అయితే శనివారం కార్యవర్గంకు ఎన్నికలు జరుగగా ఆదివారం ఎన్నికైన వారు బాధ్యతలు స్వీకరించారు. గ్రీన్ పార్కు ఎన్‌క్లేవ్ ఓరన్స్ మెయింటనెన్స్ మ్యూచవల్లీ ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ కాప్రాలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కార్యవర్గం వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిటీకి ఎన్నికైన వారిలో సొసైటీ అధ్యక్షులుగా జి.సుదాకర్, ఉపాధ్యక్షురాలుగ యాస్కి లక్ష్మి, కార్యదర్శిగా వి.శ్రీనివాసకాశ్యప, సంయుక్త కార్యదర్శిగా మొగంటి కిరణ్‌కుమార్, కోశాధికారిగ శ్రీరెడ్డి రంగనాథ్, డైరక్టర్స్‌గా టి.కృష్ణారావు, పి.లక్ష్మిప్రియ, సోనాలి ఫైర్కరాయ్, బిహెచ్ మురళీమోహన్‌లు ఎన్నికైనట్లు వీరు పదవీ బాధ్యతలు స్వీకరించటం జరిగిందన్నారు. సొసైటీ సభ్యులు అందరు ఉత్సాహంగ పాల్గొని నూతన కార్యవర్గంకు మద్దతు తెలియజేశారు.

## సిపిఎస్‌పై సిఎం మాట నిలబెట్టుకోవాలి

**కొడంగల్, జులై 20, ప్రభాతవార్త:** తెలంగాణారాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ) అధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 119 నియోజకవర్గాల్లో సాగుతున్న సీపీఎస్ జనజాగరణ యాత్ర ఆదివారం వికారాబాద్ జిల్లాలోని ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్‌లకి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నట్నం రఘువేందర్, ప్రధాన కార్యదర్శి అయుబ్‌లు స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయం నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివచ్చి పాదయాత్ర చేపట్టారు. వివాంట్ ఓపీఎస్, పాత పెన్షన్ మా హక్కు, పెట్టుబడుల పెన్షన్ బతుకంతా టెన్షన్ అంటూ నినాదాలతో పట్టణ వీధులు హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి నేరుగా సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్‌కు వినతిపత్రాన్ని అందించారు. గత 22 సంవత్సరాలుగా సామాజిక భద్రతకు దూరమై సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాద్యాయులు పడుతున్న ఇబ్బందులను, అలాగే దీనివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న నష్టాలను వివరిస్తు క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ మున్సిపల్ చైర్మేన్‌కు యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ మెనిఫెస్టో హామీని అమలు చేయాలని, రాష్ట్ర ఆదాయాన్ని షేర్ మార్కెట్ పాలు కాకుండా చూడా లన్నారు. పెన్షన్ విలువను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే తన మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దును, పాత పెన్షన్ పునరుద్ధరణను ప్రకటించిందన్నారు. తెలంగాణాలో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే 5000 మందికి పైగా సిపిఎస్ ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారని, వారికి కనీసం రూ.5000 కూడా పెన్షన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 30ఏళ్ళ పాటు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగుల సామాజిక భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. వినతిపత్రం అందుకున్న మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ సానుకూలంగా స్పందిస్తు ఉద్యోగ, ఉపాద్యాయులు అంటే మా కుటుంబ సభ్యులతో సమానం, ఉద్యోగ, ఉపాద్యాయుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పవన్, మల్లికార్జున్, శ్రవణ్, రవుఫ్‌లతో పాటు కొడంగల్ మండల టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షులు వేణు గోపాల్, లక్ష్మీనారాయణ, అబ్దుల్‌హక్‌లతో పాటు అన్ని సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ మెంబర్ జైపాల్‌రెడ్డికి అభినందనల వెల్లువ

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జులై 19, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డిని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని అంతా యిపల్లిలోని ఎస్ఎన్ ఆర్‌లో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జెపాల్‌రెడ్డి ఇరవై ఏళ్ల ప్రజా రాజకీయ ప్రస్థానంలో భాగంగా పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని అభినందనలు తెలిపి రాజకీయంగా ప్రజాసేవ కోసం మరిన్ని పదవులు దక్కాలని పలువురు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ముందుగా తెలంగాణ మలి దశ ఉద్యమం నుంచి ఆరంభమైనట్లు తెలిపారు. ముందుగా కాంగ్రెస్ కార్యకర్తగా, పార్టీ నాయకునిగా, దేవరయాంజాల్ ఎంపిటిసి సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యలపై దృష్టిని సారించి ప్రజల్లో ఉంటూ వచ్చారు. ఆ తరువాత గత పూర్వ తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా (తాజా మాజీ) కొనసాగటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పార్టీ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల్లో రాణించటం జరిగిందని పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్‌గా బి.జైపాల్‌రెడ్డి (కాంగ్రెస్) అధికారికంగ కొనసాగుతూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి, పలువురు పార్టీ మున్సిపల్ అధ్యక్షులు తుంకి రమేశ్, శామీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సందీప్‌గౌడ్, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, మాజీ ఎంపిటిసిలు, మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థిని యామినికి చెక్కు అందజేస్తున్న శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు

## యామినికి రూ.లక్ష నగదు బహుమతి

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షలో జిల్లాలో రెండవ స్థానం సాధించిన విద్యార్థిని యామినికి లక్ష రుపాయల నగదు బహుమతిని అందజేశారు. శ్రీరాం చిట్‌ఫండ్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల టాపర్ యామినికి లక్ష చెక్కును అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ సంస్థ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతుందని ప్రతి విద్యార్థి పోటీ పడి చదవాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ ఇన్సూరెన్స్ డిప్యూటిజనరల్ మేనేజర్ మురళీ, ఏరియా మేనేజర్ భాస్కర్‌రెడ్డి, రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.విజయ, టీచర్లు పాల్గొన్నారు.

# పాలనలోనూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కర్తవ్యాన్ని మరువకూడదని పిలుపునిచ్చారు. అదేవిధంగా షాద్ నగర్‌లో తెలంగాణ ఉద్యమానికి బలైన నాలుగు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున 4 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందజేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉద్యమకారులకు మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే శంకర్‌లు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను కొందరు వక్రీకరిస్తున్నారని చరిత్ర పై నిందారోపణలు చేస్తున్నారని ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనైతికంగా జరిగిందంటూ కొందరు అంటున్నారని అలాంటివారు అమరవీరుల స్థూపాన్ని చూడాలన్నారు. స్థూపమే 1200 మంది బలిదానాలకు అన్నారు. తెలంగాణ పోరాటం పూర్తిగా ఆత్మగౌరవ పోరాటమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థూపాన్ని ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఎంతో గుర్తించాలని త్వరలోనే ఉద్యమకారులకు కూడా ప్రభుత్వ నుండి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.

**ఉద్యమకారులకు 20 ఎకరాల ఇళ్ల స్థలాలు: ఎమ్మెల్యే శంకర్..**

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత పాలకులు ఉద్యమకారులను నిరక్ష్యం చేశారని విమర్శించారు. గద్దర్ వంటి మహనీయులను అవమానించారని, అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను కూడా పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా ఉద్యమకారుల సంక్షేమంపై సరైన దృష్టి పెట్టలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గౌరవిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని నిజమైన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు అందించేందుకు 20 ఎకరాల భూమిని త్వరలో కేటాయించనున్నట్లు సభ వేదికగా ప్రకటించారు. ఉద్యమకారులు ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు.

**మరుగున పడిన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి: వెన్నెల గద్దర్**

రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు గుర్తింపు లేక మరుగున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చరిత్రను మనమే లిఖించుకోవాలని, తెలంగాణ ఉద్యమంపై సమగ్ర గ్రంథం వెలువడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అడవుల నుంచి సమాజంలోకి వస్తున్న కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. గద్దర్ చూపిన ఆశయాల మార్గంలో తాను కూడా పనిచేస్తానని



తెలిపారు.

**నా బిడ్డ త్యాగం వృథా కాలేదు - శంకరమ్మ భావోద్వేగం**

మహిళా కమిషన్ సభ్యురాలు, అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ సభలో భావోద్వేగంగా మాట్లాడారు. తన కుమారుడు ప్రాణత్యాగం చేస్తూ జై తెలంగాణ" నినాదం చేశాడని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచే నాయకులు ప్రతి ఊర్లో ఉండాలని ఆమె కోరారు. తన కుమారుడి త్యాగం వృథా కాలేదని, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు.

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభిస్తోందన్నారు. తెలంగాణ కోసం తాను 17 సార్లు ఢిల్లీకి వెళ్లి పోరాడానని గుర్తు చేశారు. అమరవీరులు కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు బిడ్డల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, ఆత్మహత్యలు ఎప్పటికీ శరణ్యం కాదని సూచించారు. కవి, రచయిత వంగూరి గంగిరెడ్డి మాట్లాడుతూ, షాద్‌నగర్‌లో నిర్మించిన అమరవీరుల స్తూపం కేవలం నిర్మాణం కాదని, అది తెలంగాణ ఆశయాలను తరతరాలకు చాటే ఒక దీపమని అన్నారు. ఉద్యమకారులను గౌరవిస్తూ ఎమ్మెల్యే శంకర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కోదండరాం విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపం నిర్మించిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కే దక్కుతుందని అన్నారు. సభ ప్రారంభంలో తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళుల ర్పించారు. టీజేఏసీ నాయకులు మూలే జనార్ధన్, కరుణాకర్ నిర్వాహకులుగా వ్యవహరించగా, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ జెఏసి కమిటీ చైర్మన్‌గా రాంబల్ నాయక్

**షాద్‌నగర్, జులై 19, ప్రభాతవార్త :** షాద్‌నగర్‌లోని మా కన్వెన్షన్ హాల్‌లో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు గంటలకు పైగా సాగిన సుదీర్ఘ సమావేశంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జేఏసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక చేశారు. కోఆర్డినేటర్లుగా తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), పినపాక ప్రభాకర్‌ను నియమించారు. జేఏసీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్ ఎన్నిక కాగా, కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ), వద్దే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు. కోచైర్మన్లుగా అర్జునప్ప (టీపీఎఫ్), పెంటనుల్ల నరసింహ మాదిగ (ఎంఆర్పీఎస్), బిచ్చా నాయక్ (ఎల్‌హెచ్‌పీఎస్), వరప్రసాద్ (బీసీ సేన), శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), ఆకాష్ (ఏఎస్ఎఫ్ఐ), రవీంద్రనాథ్ (పీఏవీ), రామ్‌చందర్ (పీకేఎం), పీజీ శ్రీనివాస్ (టీయూజేఏసీ), సత్యనారాయణ (పెండింగ్ ప్రాజెక్టుల జేఏసీ), బత్తుల జంగయ్య (వ్యవసాయ కార్మిక సంఘం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఈకో పార్క్ పేరుతో సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు జారీ చేసిన జీవో నెం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 641 రద్దు అయ్యే వరకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నిరంతర ఉద్యమాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

## గోదాదేవికి లక్షగాజుల ఉత్సవం

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నారు రంగనాయకస్వామి దేవస్థానంలో ఆదివారం లక్ష గాజుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసంలో గోదాదేవి/అండాళ్ అమ్మవారికి మొదటి సారిగా ప్రత్యేకంగా ఈ గాజుల సమర్పణ వేడుకను జరిపారు. ఆలయ ఆవరణలో మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఉత్సవమూర్తులకు గజవాహన సేవ నిర్వహించారు. అమ్మవారి లక్షగాజుల ఉత్సవంలో మాజీ ఎంపీ మాలోత్ కవితతో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గాజులను సమర్పించుకున్నారు. ఆలయంలో గోదాదేవి అమ్మవారిని దర్శించుకొని భక్తులు, ఆలయ ధర్మకర్తల మంత్రోచ్ఛరణల మధ్య సామూహిక కుంకుమార్చన చేశారు. గతంలో అండాళ్ అమ్మవారు ఎదులాబాద్‌లో జరిగిన జాతరలో స్వయంగా వచ్చి గాజులు వేయించుకున్నదని కథలు ఉన్నాయని వారు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# నగరంలో ఫిపా ఫుట్‌బాల్ ప్రపంచకప్ మ్యాచ్ ఫీవర్..!

**ఉప్పల్, జులై 19 ప్రభాతవార్త :**

ప్రపంచంలోనే అత్యంత ఆదరణ ఉన్న ఫీఫా ఫుట్ బాల్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేం దుకు సిటీ జనులు పోటీపడ్డారు. ఆదివారం అర్ధ రాత్రి 12.30కు ప్రారంభం అయిన అర్జెంటీనా, స్పెయిన్ జట్ల తుది సమరాన్ని వీక్షి ంచేందుకు పలుచోట్ల భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. హోటళ్లలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇచ్చింది ఉత్తర అమెరికా ఖండంలోని దేశాలు కావడంతో ఆయా దేశాల టైమ్ జోన్ మేరకు ఇప్పటికే సుమారు 40 రోజు లుగా



నగరంలోని ఫుట్‌బాల్‌అభిమానులు మ్యాచ్‌లను ఆస్వాదించారు. ఆదివారం జరిగే ఫైనల్ కోసం మరింత ఉత్సాహంగా తిలకించారు. హైద రాబాదీల అభిమాన ఆటగాడు లయోనల్ మెస్సీ సారదజ్యంలో అభిమాన జట్టు అర్జెంటీనా పోటీ పడుతుంటే ఇక తెల్లవారుజాము వరకైనా మేల్కొ న్నారు. స్పెయిన్ కంటే అర్జెంటీనానే మనవాళ్ల ఫేవరెట్ అని.. మెజారిటీ సిటీజనుల మొగ్గ అర్జెంటీనా వైపే అని హైదరాబాద్‌లోని ఫుట్‌బాల్ కోచ్‌లు, ఆటగాళ్లు పేర్కొంటున్నారు. 2022లో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్లో ఫ్రాన్స్, అర్జెంటీనా తలపడగా అప్పుడూ మనవాళ్లు అర్జెంటీనాకే మద్దతు పలికిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఇక గత కొన్ని మ్యాచ్‌లలో ఓపెన్ స్క్రీనింగ్‌లో వచ్చిన స్పందన కూడా ఇదే విషయం స్పష్టం చేస్తోంది. గత ఏడాది చివర్లో మెస్సీ హైదరాబాద్ లో పర్యటించిన సందర్భంలో విశేష ప్రజాదరణ దక్కింది. అప్పట్లో కేరళ వంటి ఫుట్ బాల్‌కు ఆదరణ విపరీతంగా ఉండే రాష్ట్రంలో కాకుండా మెస్సీ భాగ్య నగరానికి రావడం విశేషం. దీన్ని బట్టే.. ఇప్పుడు అతడు వరుసగా రెండోసారి ప్రపంచ కప్ అందుకోవాలని హైదరాబాదీలు బలంగా కోరుకుంటున్నారు.

**భారీ స్క్రీన్‌లు ఏర్పాటు**

ఫిపా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కోసం నగరం లోని పలు ప్రాంతాల్లో రెస్టారెంట్లు, క్లబ్‌లలో భారీ ఏర్పాట్లు చేశారు. ఫుట్‌బాల్ ఫైనల్ మ్యాచ్ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకునే, శనివారం అర్ధరాత్రి జరిగిన ఫ్రాన్స్ ఇంగ్లండ్ (మూడో స్థానం కోసం) మ్యాచ్, ఫైనల్ సందర్భంగా బార్లు, క్లబ్లు, మైక్రో బ్రూవరీలు రాత్రిళ్లు ఎక్కువసేపు తెరిచి ఉంచ డానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. దీంతో ఆదివారం పలుచోట్ల భారీ స్క్రీన్‌లు మ్యాచ్ తిల కించేందుకు ఏర్పాటు చేశారు. కాగా, ఈ నిర్ణ యాన్ని ఫుట్‌బాల్ ఫైనల్‌కు తాత్కాలిక సడ లింపుగా మాత్రమే కాక నగర నైట్ లైఫ్‌కు ఊపు నిచ్చే దిశలో తొలి అడుగుగా ఆతిథ్య రంగం భావిస్తోంది. ఈ అనుమతులను సద్వినియోగం చేసుకుని పూర్తి స్థాయి రాత్రి వేళ వ్యాపారాలకు బాటలు వేసుకోవాలని ఆశిస్తోంది. అభివృద్ధిదా యక నైట్ లైఫ్ నగరంలో సాధ్యమని నిరూపిం చడానికి ఇదొక సువర్ణావకాశమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ధారూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం

**ధారూర్, జులై 19, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ధారూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వికారాబాద్ డీసీసీ సభ్యులు బాబా ఖాన్, మాజీ జడ్పీటీసీ కుక్కింద రాములన్న, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జైదుపల్లి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీని పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు ప్రకటించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా మల్లేశం, ఉపాధ్యక్షులుగా మొసిన్ ఖురేషి, బి. వెంకటేష్, జనరల్ సెక్రటరీగా శివకుమార్, సెక్రటరీలుగా కుమ్మరి రాము, అబ్దుల్ మజీద్, యాదయ్యలను నియమించారు. ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను నాయకులు అభినందించి, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్, రఘుగౌడ్, అమర్ పటేల్, అశోక్, జాకీర్, యూనుస్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పౌరుల హక్కులను గౌరవించాలి: ఎమ్మెల్యే యాదయ్య

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఎక్కడా లేని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు ఇచ్చిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 275వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే యాదయ్య విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కులవ్యవస్థను దృష్టిలో పెట్టుకొని దేశ స్థితిగతుల కారణంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాదయ్య అంబేద్కర్ అందించిన సేవలను, పోరాటాలను తెలియజేస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రజాకవి అందెశ్రీ 65వ జయంతి సందర్భంగా ఫ్లెక్సీకి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ ఈసందర్భంగా అందెశ్రీ జీవితచరిత్రను వివరించారు. భారత రాజ్యాంగంపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, కర్రె రాజేశ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి నాయకులు బందారు రాందాస్, బర్ల రాధాకృష్ణ, సత్యం, జి.నర్సింహ్మా, నాగేశ్, రహమాన్, బాలయ్య, సుధాకర్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రవీణ్‌రావును బయటకు పంపిస్తున్న పోలీసులు

## రైతు రుణమాఫీ కోసం నిరసన

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో రుణాలు పొందిన 1,189 మంది రైతులకు ఇప్పటి వరకు ఋణమాఫీ కాలేదని బిజెపి మేడ్చల్ జిల్లా మీడియా కన్వీనర్ చలువాది ప్రవీన్‌రావు నిరసన వ్యక్తం చేయడం చర్చనీయంగా మారింది. ఘట్‌కేసర్‌లో జరిగిన ప్రజాకవి అందెశ్రీ జయంతి, స్మృతివనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాసంక్షేమ పథకాలను వివరిస్తూ రైతులకు ఋణమాఫీ చేసినట్లు తన ప్రసంగంలో ప్రస్తావించగా వేదిక ముందు కూర్చున్న బిజెపి నాయకులు ప్రవీన్‌రావు లేచి ఘట్‌కేసర్‌లో ఋణమాణీ కాలేదని నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆయనను సభ నుంచి బయటకు పంపించి వేశారు. సీఎం సభ సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికి బిజెపి నాయకులు ప్రవీణ్‌రావు వచ్చి సీఎం ప్రసంగిస్తుండగా అడ్డగించి నిరసన తెలుపడం స్థానికంగా చర్చనీయంగా మారింది. సీఎం సభ సందర్భంగా పోలీసులు పలువురు బిజెపి నాయకులను, జేఏసీ సభ్యులను, రైల్వేవంతెన బాధితులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి రాత్రి వదిలిపెట్టారు.

రైతు ఋణమూఫీ విషయమై సభ బయట ఉన్న రైతు ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీలు విలేకరులతో మాట్లాడారు. సొసైటీలో ఋణాలు పొందిన 1189కి ఇప్పటికి రుణమాఫీ రూ. 2 లక్షలు అమలు కాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు చేయడం లేదని వారు ప్రశ్నించారు. రైతుల కోసం అన్ని చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఘట్‌కేసర్ రైతాంగానికి ఋణమాఫీ చేయకుండా కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఋణమాఫీ అమలు చేసి రైతులను అప్పుల నుంచి కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## గెలుపోటములు చూడకుండా సాధన చేయండి

**ఘట్‌కేసర్ రూరల్, జులై 19, ప్రభాతవార్త:** గెలుపోటములతో నిమిత్తం లేకుండా విద్యార్థులు నిత్యం సాధన చేయడం ద్వారానే విద్యలోనైనా ఆటల్లో అయినా విజయం సాధిస్తారని రోటర్ డ్యాం ఇంటర్నేషనల్ స్కూల్ డైరక్టర్ జి. శ్వేతా రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ చౌదరిగూడలోని రోటర్ డ్యాం ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరక్టర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ అవసరమని అన్నారు. క్రమ శిక్షణ కల్గియుండి నాయకత్వ లక్షణాలు కల్గిఉంటే ఎప్పుడూ విజయం మన వెంటనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి పిల్లలచే వివిధ పదవులను ఆలంకరింపజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనలు ఆవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ విద్యార్థి కార్తీక్ రెడ్డికి ఘన సన్మానం

**దుద్యాల్, జులై 19, ప్రభాతవార్త:**



దుద్యాల్ మండలం ఈర్లపల్లి గ్రామానికి చెందిన చిన్నారెడ్డి-లక్ష్మి దంప తుల కుమారుడు కార్తీక్ రెడ్డి నీట్2026లో ఆల్ ఇండియా స్థాయిలో 25,965వ ర్యాంకు, తెలంగాణలో 3,096వ ర్యాంకు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు కార్తీక్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరి న్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, ఉపాధ్యాయుడు అంజిలయ్య, కండక్టర్ మొగులప్ప, కృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

## ఎస్ఐపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

**దుద్యాల్, జులై 19, ప్రభాతవార్త:** పూడూర్ మండలం చన్‌గోముల్ ఎస్సై భరత్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలపై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపి విధుల నుంచి సస్పెండ్ చేయాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దుద్యాల్ మండల కేంద్రంలో ఆదివారం నిరసన చేపట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతుల ఫిర్యాదులపై నిష్పాక్షి కంగా స్పందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సోమన్‌గుర్తి, చన్‌గోముల్, అంగడి చిట్టంపల్లి, కండ్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు బాధితుల ఫిర్యాదుల్లో ఎస్సై వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ, డీఐజీ జోక్యం చేసుకుని బాధితుల ఫిర్యాదులను పునర్విచారణ చేసి న్యాయం చేయాలని, ఆరోపణలు రుజువైతే ఎస్సైపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేష్, అంజయ్య, నరేష్, పి. మహేష్, వెంకటేష్, రాములు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 23న మాంకాళమ్మ బోనాలు, 24న రంగం జాతర

**జవహర్‌నగర్, జులై 19, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్లలో ఒకటైన జవహర్‌నగర్‌లో నిర్వహించే శ్రీ మాంకాళమ్మ అమ్మవారి బోనాల జాతరకు సంబంధించిన తేదీలను ఆలయ కమిటీ సభ్యులు ప్రకటించారు. కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది శ్రీ మాంకాళమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఆగస్టు 23వ తేదీన ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం ఆగస్టు 24వ తేదీన సంప్రదాయబద్ధంగా రంగం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జవహర్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కమిటీ సభ్యులు కోరారు. ఉత్సవాల విజయవంతానికి స్థానిక ప్రజలు, యువత, భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బోనాల జాతర సందర్భంగా భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభిం చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజు, కారింగుల శంకర్ గౌడ్, బండకింది ప్రసాద్ గౌడ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కోటేష్ గౌడ్, గొడుగు వేణు, రాజు, నవీన్, రవి. సంతోష్ గుప్తా. తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు సభ్యులు విజయేందర్‌గౌడ్‌కు స్వాగతం

**ఘట్‌కేసర్, జులై 19, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట దేవాలయ సభ్యులుగా నియమితులైన తూళ్ల విజయేందర్‌గౌడ్‌కు ఘట్‌కేసర్‌లలో నాయకులు స్వాగతం పలికారు. ఆదివారం ఆయన ప్రమాణ స్వీకారం చేసేందుకు యాదగిరిగుట్టకు వెళ్తుండగా ఘట్‌కేసర్ బైపాస్ రహదారిపై స్థానిక నాయకులు కొద్దిసేపు ఆపి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం మాజీ చైర్మన్ దొంకెన బిక్షపతిగౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, నాయకులు సామల జగన్మోహన్‌రెడ్డి, పాటి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు..

## ఫొటోగ్రాఫర్‌పై పోక్సో కేసు నమోదు

**జూబ్లీహిల్స్, జులై 19, ప్రభాతవార్త :** ప్రేమ పేరుతో ఓ బాలికను వేధిస్తూ, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన యువకుడిపై బోరబండ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ సైట్3 ప్రాంతానికి చెందిన సుజల్ (19) ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. ఓ స్నేహితుడి ద్వారా పరిచయమైన బాలికకు ప్రేమ ప్రతిపాదన చేయగా బాలిక తిరస్కరించడంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక అతని ప్రతిపాదనకు అంగీకరించింది. అనంతరం సుజల్ బాలికను పదేపదే వేధిస్తూ, ఆమె అనుమతి లేకుండా బలవంతంగా ముద్దుపెట్టు కోవడం, చేతులు పట్టుకోవడం, నడుమును తాకడం వంటి అసభ్యకర చర్య లకు పాల్పడ్డాడు. బాలిక అతనితో మాట్లాడడం మానేసినా, వెంట పడుతూ ప్రేమించాలంటూ ఒత్తిడి తీసుకొచ్చాడు. తనతో మాట్లాడాలని, బయటకు రావాలని, ప్రేమించాలంటూ మళ్లీ వేధించడంతో బాధిత బాలిక పోలీసులకు ఫిర్యాదు చేయగా బోరబండ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 74, 78తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 7, 8 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బోరబండలో ఒకే రోజు నలుగురు అదృశ్యం

**జూబ్లీహిల్స్, జులై 19, ప్రభాతవార్త:** బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే రోజు నలుగురు వ్యక్తులు అదృశ్యమైన వేర్వేరు ఘటనలు నమో దయ్యాయి. ఎర్రగడ్డ పీజీ హాస్టల్ నుంచి సుమిత్ భరత్ లంకపురే(19) కనిపించకుండా పోగా, కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన దినేష్ కుమార్ నుంచి "ఇదే నా చివరి సందేశం" అంటూ మెసేజ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మరో ఘటనలో షేక్ జకీరా అనే యువతి ఇంటి నుంచి అదృశ్యమైంది. అలాగే ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అబ్బాని జగదీశ్వర్ ఆస్పత్రి నుంచి వెళ్లిపోయాడు. ఈ ఘటనలపై బోరబండ పోలీసులు మిస్సింగ్ కేసులు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న రాహుల్

## కాంగ్రెస్ సాంస్కృతిక సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా దుద్దు రాహుల్

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా దుద్దు రాహుల్‌ను పార్టీ నియమించింది. జిల్లా అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ నుంచి రాహుల్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షుడు చక్రాల రఘు, సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడు దరువు అంజన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సేన కార్యదర్శిగా కొదమగుండ్ల అమృతయ్య, పోచంపల్లి బాలరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గాజ్జల రాంచందర్‌లను కూడా నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్, దప్పు రామస్వామి, రాములు, పోతరాజు సోమయ్య, కొంగర నరహరి, సయ్యద్ జిలానీ పాషా తదితరులు పాల్గొని దుద్దు రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టాభిరామ్ పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్ ఆవిష్కరణ



పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న విశాలాక్షి, మల్లం రమేష్ తదితరులు

**రవీంద్రభారతి, జూలై 19 ప్రభాతవార్త :** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు డా. బి.వి.పట్టాభిరామ్ ఇంద్రజాలం, సైకాలజీ రంగాలతోపాటు రచయితగా ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతికి గొప్పఖ్యాతిని ఆర్జించిపెట్టారని పోస్ట్‌మాస్టర్ జనరల్ ఎన్.ఆర్.విశాలక్షి అన్నారు. ఆయన పేరున తమ శాఖ ద్వారా ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల చేయడం ఎంతో సబబు, ఆనందంగా ఉందన్నారు. జెసిఐ, జూనియర్ అల్యూమిని క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జోన్ ఛైర్మన్ నవీన్‌కుమార్ చావ్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కళారత్న డా. జి.వి.ఎన్.రాజు స్వాగతం పలికారు. పట్టాభిరామ్ సతీమణి జయాపట్టాభిరామ్, కుమారుడు భావరాజు ప్రశాంత్, సోదరుడు బి.వి.సత్యనరేష్‌తోపాటు వంశీ సంస్థల అధినేత శిరోమణి వంశీ రామరాజు, కిన్నెర సంస్థల వ్యవస్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, జె.సి.శ్రావణ్, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చివరగా తండ్రి ఆశయాలు కొనసాగి స్తామని, వారిపేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రశాంత్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుమారునికి సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత



సిఎంఆర్ఎఫ్ చెక్కు అందచేస్తున్న కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ కార్యకర్త హర్షియా కుమారుడి కాలు ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్ అందుకున్నారు. ఆదివారం ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత వి.హనుమంతరావు చేతుల మీదగా రూ. 50 వేల చెక్కును హర్షియా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కారనయదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న మాల నాయకులు

**సైఫాబాద్, జూలై 19 (ప్రభాతవార్త):** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో మాలల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ అనేక మంది మాలలు ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జై భీమ్ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ చైర్‌పర్సన్ మల్లు అంజలికుమారి, వైస్-చైర్మన్ దాసరి విశాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మాల ప్రజాఫ్రంట్ చైర్మన్ డా.మందాల లింగస్వామి, ది నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాదారం వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సాకుగా తీసుకొని రోస్టర్ విధానం వల్ల గ్రూప్-3లో ఉన్న మాల, ఇతర 25 కులాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రూప్-3 మొదటి రోస్టర్ పాయింట్ 22 వద్ద ఉండటంతో గత ఏడాదిలో వచ్చిన అనేక ఉద్యోగ నోటిఫికేషన్లలో మాల, ఇతర 25 కులాలకు అసలు ఉద్యోగాలే రాలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మొదటి రోస్టర్ పాయింట్‌ను 22 నుంచి 16కు మార్చాలని, మాలలకు 50 లోపు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలను ఐక్యంచేసి ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుణ్యభూషణ్‌ప్రసాద్, మేసే నాంచర్, తాలూకా రాజేష్, భుజంగరావు, సత్యనారాయణ, సుగుణ, సౌభాగ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: ఇన్‌స్పెక్టర్ మధుబాబు

**చిక్కడపల్లి జూలై 19 (ప్రభాతవార్త):** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్ మధుబాబును బీజేపీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. బీజేపీ నేతలు రత్నసాయిచంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నవీన్‌కుమార్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. వీరి వెంట బీజేపీ సీనియర్ నాయకులు జి.శ్రీకాంత్, జి. దామోదర్, ఎ.సురేష్‌కుమార్, వెంకట్ పాల్గొన్నారు. ఇన్స్పెక్టర్ మధుబాబు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమన్నారు. శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి, నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కాలనీల్లో రాత్రి వేళల గస్తీని మరింత ముమ్మరం చేస్తామని, సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించవచ్చని, బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఉజ్జయినీ మహాకాళీ జాతరను వైభవంగా నిర్వహిస్తాం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట, జూలై 19, ప్రభాతవార్త :** తెలంగాణా సంస్కృతిని చాటిచెప్పే ఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతరను వైభవంగా నిర్వహిస్తామని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అమ్మవారి ఆలయంలో సేవలు అందించే దక్కన్ మానవ సేవాసమితి శతాబ్ది సమావేశంలో ఎమ్మెల్యే తలసాని ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే తలసానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలను ఘనంగా నిర్వహించాలనే ఆలోచనతో ప్రైవేటు దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. 200 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి జాతరకు లక్షలాది మంది భక్తులు దేశ విదేశాల నుంచి తరలి వస్తారని చెప్పారు. అందుకనుగుణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకతీతంగా అమ్మవారి జాతరను ఐక్యతతో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఏటా అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే భక్తులకు దక్కన్ మానవ సేవా సమితి, నల్లగుట్ట అభివృద్ధి సంఘం, మున్నూరు కాపు సంఘం, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ తదితర సంస్థలు అందిస్తున్న సేవలను తలసాని అభినందించారు. 2వ తేదీన జరగనున్న అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పిల్లి శ్రీనివాస్, అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, రఘుమోహన్, మాశెట్టి శ్రీనివాస్, కమల్‌కుమార్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, కిషోర్, నాగులు, కోటేశ్వర్‌గౌడ్, సతీష్, గణేష్, మహేష్, ఆనంద్‌పాటిల్, అరుణ్ భట్, జయరాజ్, ధరంచౌదరి, సత్యనారాయణ, మధు ముదిరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**దక్కన్ మానవ సేవా సమితి అధ్యక్షుడిగా తలసాని ఏకగ్రీవ ఎన్నిక...**

దక్కన్ మానవ సేవా సమితి సేవలను మరింత విస్తృతం చేసేలా వినూత్నమైన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దక్కన్ మానవ సేవాసమితి స్థాపించి 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని 100వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో శతాబ్ది కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్కన్ మానవ సేవా సమితిని 1926లో స్థాపించిన విషయాన్ని గుర్తు చేసారు. ఎంతో చరిత్ర కలిగిన సమితికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తలసానిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



బండ్లగూడ డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## గుర్తింపులేని పాఠశాలలపై చర్యలు తీసుకోండి

**చాంద్రాయణగుట్ట, జులై 19, ప్రభాతవార్త :** పాతబస్తీ బండ్లగూడ జోన్ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ పాతనగర ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖాధికారి (డిప్యూటీ ఈవో) బి.వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధులు పి.యాదిరెడ్డి, లలిత, పుల్లారెడ్డి, ఎ.కిషన్‌రావు, వి.వెంకటాచారి, రాజశేఖర్, ఉపేందర్, శ్రీకాంత్, పాంచజన్యం తదితరులు గుర్తింపులేని పాఠశాలు వ్యవహరిస్తున్న తీరును వివరించారు. కొంతమంది ప్రభుత్వ గుర్తింపు లేకుండానే యథేచ్ఛగా పాఠశాలలు ఏర్పాటు చేసి అబద్ధపు ప్రచారాలతో విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. మరికొన్ని పాఠశాలలు ఏడో తరగతి వరకు మాత్రమే గుర్తింపు కలిగి, పదో తరగతి వరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఉప్పుగూడ ప్రాంతంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు, అసత్య ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను మోసగిస్తుండడంతో ఛత్రినాక పోలీసు స్టేషన్‌లో ఆ పాఠశాల నిర్వాహకుడిపై కేసు నమోదైనట్లు పేర్కొన్నారు.

## బిజెపి సెంట్రల్ జిల్లా కార్యవర్గంలో ఇద్దరు నియామకం

**జూబ్లీహిల్స్, జూలై 19, ప్రభాతవార్త :** బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గంలో జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌కు చెందిన దండుగుల శ్రీనివాస్, ఫిల్మ్‌నగర్ మాగంటికాలనీకి చెందిన మేకల గణేష్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## శ్రీపెద్దమ్మ తల్లికి బంగారు బోనం సమర్పణ

**చార్మినార్, జూలై 19 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఆదివారం భాగ్యనగర్ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు మల్యాల మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లికి వారికి బంగారు,వెండి బోనాలు,పట్టు వస్త్రాలు,వడి బియ్యం సమర్పించారు.పాతబస్తీ హరిబౌలి నుంచి ప్రయాణమైన శోభా యాత్ర జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి చేరుకుంది.ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ సమక్షంలో అమ్మవారికి బంగారం బోనంను శాస్రోక్తంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి మాజీ అధ్యక్షులు రాకేష్ తివారీ,ప్రవీణ్ కుమార్ గౌడ్,జనగామ మధుసూదన్ గౌడ్,దేవాలయాల కమిటి ప్రతినిధులు హంసరాజ్,అశోక్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఆదివారం హరిబౌలి శ్రీ బంగారు మైసమ్మకు బంగారు,వెండి బోనంలను సమర్పించారు.



ఊరేగింపులో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు



మాట్లాడుతున్న వడ్లమూరి

## కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

**సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త :** దేశంలో విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించి లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. దేశంలో 2014 నుంచి మొన్నటివరకు కేంద్రం నిర్వహించిన అన్ని పరీక్షలలో లీకేజీలు, అవినీతి అక్రమాలు జరిగాయని ఇందుకు ప్రధాని నరేంద్రమోదీ బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ పరివర్తన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లీక్‌లకు కారణమైనవారిని కేంద్రం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని క్రాంతి జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిట్ దీప్కు పోరాటాలకు దళిత బహుజన పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని చెప్పారు. గతంలో దేశ వ్యాప్తంగా ప్రజలు, ప్రతిపక్షాలు కేంద్ర విద్యా శాఖ మంత్రిని రాజీనామా చేయాలని కోరడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతి అక్రమాల్లో మునిగిందని తక్షణమే విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి విధానాలను అమలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. సోమవారం ఢిల్లీలో క్రాంతి జనతా పార్టీ, ఇతర ప్రజాస్వామిక శక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే 'చలో పార్లమెంట్ ముట్టడి' కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ శ్రేణులు పాల్గొంటారని ఆయన తెలిపారు.సమావేశంలో నాయకులు బి.ధర్మరాజుగౌడ్, మోహనరావు, గణేష్, నక్కా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

**జీడిమెట్ల, జూలై 19, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 292వ డివిజన్ ఎస్ఆర్.నాయక్‌నగర్ జనప్రియ కాలనీ సమీపంలో ఆదివారం నిర్వహించిన 51వ ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్యులు అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా శిబిరానికి ప్రజలు విశేషంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, టిటికె.శ్రీను, బాబీ, నాగమణి, కిరణ్, సాధుయాదవ్, నర్సింహారెడ్డి, శివరెడ్డి, గజ, ఎస్ఆర్.నాయక్‌నగర్ జనప్రియ కాలనీ వాసులు, టీమ్ బీకేఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షీర సాగర యాదవ సంఘం చైర్మన్‌గా రాజుయాదవ్

**చాంద్రాయణగుట్ట, జూలై 19, ప్రభాతవార్త :** పాతబస్తీ కందికల్ బోయిగూడ జాంబాయి క్షీర సాగర యాదవ సంఘం నూతన చైర్మన్‌గా పుట్ట రాజు యాదవ్ నియమితులైయ్యారు. ఆ సంఘ సర్వసభ్య సమావేశం ఆదివారం జాంబాయిలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా బండ నేత్రానంద యాదవ్, అధ్యక్షులుగా గోవు లక్ష్మణ్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా అరకుల అఖిలేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మంకం సందీప్ యాదవ్, పుట్ట దయాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మల్‌రెడ్డి శశియాదవ్, కార్యదర్శులుగా గోవు శివయాదవ్, మ్యాకల సుధాకర్ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా జంగ రోహిత్ యాదవ్, బంటు విశ్వకాంత్‌యాదవ్, ఆర్గనైజర్స్‌గా తోకల శ్రీకాంత్ యాదవ్, పుట్ట మనోహర్ యాదవ్, కోశాధికారులుగా జంగ శ్రీనాథ్ యాదవ్, గోవు బాల్‌రాజ్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా జంగ రవీందర్ యాదవ్, మ్యాకల భాస్కర్ యాదవ్, గోవు చంద్రశేఖర్ యాదవ్, జంగ జయంత్ యాదవ్, జంగ శ్రీకాంత్ యాదవ్, పోతర్ల వినయ్ యాదవ్, యూత్ వింగ్ అధ్యక్షులుగా జంగ కార్తీక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా అరకుల అఖిలేష్ యాదవ్‌లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు యాదవ్, శశి యాదవ్‌లు మాట్లాడుతూ యాదవ్‌ల 1976లో ఏర్పడిన సంఘం ఆధ్వర్యంలో యాదవుల మధ్య ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.

# కనీస వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్




ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త :** ఐడీఏ బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని బొల్లారం చౌరస్తాలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కనీస వేతనాల జీవో-6ను అన్ని పరిశ్రమల్లో తక్షణమే అమలు చేయడంతోపాటు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌వంటి చట్టబద్ధమైన సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 300 మంది పారిశ్రామిక కార్మికులు ర్యాలీలో పాల్గొని తమ డిమాండ్లకు మద్దతు తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో-6 ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. ఈ విషయాన్ని కార్మికులకు తెలియజేస్తూ పరిశ్రమల్లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయూ నాయకులను బెదిరించడం సరికాదని, అలాంటి బెదిరింపులకు సీఐటీయూ భయపడదని స్పష్టం చేశారు. ఎక్కడ కార్మికులకు అన్యాయం జరిగినా అక్కడ ఎర్రజెండా అండగా నిలిచి పోరాడుతుందని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టబద్ధ హక్కులు ఇవ్వకుండా కార్మికులను దోపిడీ చేస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీచేసిన సీఐటీయూ నాయకులను బెదిరించడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి గణేష్, నాయకులు వెంకటరామయ్య, వెంకటరాజ్యం, లింగస్వామి, రాజశేఖర్, సత్తిబాబు, యంగ్ వర్కర్స్ కన్వీనర్ మణికంఠ, బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్‌తోపాటు వివిధ పరిశ్రమలు, మున్సిపల్, ఆటో, తోపుడుబండ్ల, సంత మార్కెట్, భవన నిర్మాణ కార్మికులు, వివిధ మండలాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పూరి జగన్నాథ రథయాత్ర

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త :** శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన పూరి జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. దేవస్థానం నుంచి జయదీపిక ఎస్టేట్స్ వరకు సాగిన రథయాత్రను దేవస్థాన ధర్మకర్త కొలను శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొన్నారు. రథయాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొని "జై జగన్నాథ" నినాదాలతో స్వామివారికి జయజయధ్వానాలు చేశారు. భక్తి పారవశ్యంతో సాగిన ఈ రథయాత్ర ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన భక్తబృందం, ప్రధాన అర్చకులు బదరినారాయణాచార్యులు, వెంకటరమణాచార్యులు, వాసు వరగాని, ఏలూరి సత్య (నాని), రామచంద్ర నాయక్, లక్ష్మణ్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేష్

**సంజీవరెడ్డి నగర్, జూలై 19, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్బీ నరేష్ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా సిద్ధం చేసిన గంధం పూలహారాన్ని ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌కు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్బీ నరేష్ కుటుంబ సభ్యులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. కాగా కళ్యాణ మహోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త :** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి ఆదివారం విద్యాభ్యాసంకోసం రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. శివాలయనగర్(సూరారం)కు చెందిన మంద్రు ఆర్తి కుమార్తె మంద్రు అను ఎస్టేర్ సూరారంలోని సీఎం అకాడమీలో 10వ తరగతి చదువుతోంది. విద్యార్థిని పాఠశాల ఫీజుల కోసం భారత్ ఎలక్ట్రికల్‌వర్క్స్ యజమాని జనుమల అహోలియబ్ సహకారంతో రూ.25 వేల విలువైన చెక్కును అందజేసినట్లు హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మూడే రవి నాయక్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ట్రస్ట్ తరఫున విద్యా సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మూడే లక్షీ ‌‌ మ్రదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో భారీ చేరికలు

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త:** ప్రగతినగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ జెండావిష్కరణ కార్యక్రమంలో భారీగా కార్యకర్తలు బీజేపీలో చేరారు. డివిజన్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం ఓల్డ్ విజేత సర్కిల్ నుంచి వందలాది మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీ నిర్వహించి కొల్లి మాధవికి ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రశాంతి గోల్డెన్ హిల్స్‌కు చెందిన తూమాటి శంకర్రావు, ఈశ్వర్ విల్లాస్‌కు చెందిన నాగరాజు, ఫస్ట్ లేఔట్‌కు చెందిన చంద్రశేఖర్‌తో పాటు వివిధ కాలనీల నుంచి పలువురు కార్యకర్తలు బీజేపీలో చేరగా, కొల్లి మాధవి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నియామకాలను ప్రకటించారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా తూమాటి శంకర్రావు, యువమోర్చా అధ్యక్షుడిగా దొడ్డ పవన్, ప్రధాన కార్యదర్శిగా రామరాజు, మైనార్టీ మోర్చా అధ్యక్షురాలిగా భారతి జైన్‌లను నియమించారు. నియామక పత్రాలను కొల్లి మాధవి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి యాదవ్, రచ్చ చక్రధర్, శ్రీధర్ రెడ్డి, మందపాటి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్షశ్రీ, ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్, ఉపాధ్యక్షులు నల్లమోతు నరేష్, శివకుమార్ గుప్తా, సత్యనారాయణ, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాన్ని ఆదుకున్న అపార్ట్‌మెంట్ వాసులు

**అల్వాల్, జూలై 19 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌కు గురై ఇంటి పెద్ద మనిషి మృతి చెందడంతో ఆ పేద కుటుంబం రోడ్డున పడింది. మానవతా దృక్పథంతో మాధురి రెసిడెన్సీ అపార్ట్‌వాసులకు దాతలు తోడవడంతో రెండున్నర లక్షలు రూపాయలు కుటుంబానికి అందించిన ఘటన అల్వాల్‌లో చోటుచేసుకుంది. ఇటీవల మాధురి రెసిడెన్సీ దగ్గర విద్యుత్ షాక్‌కు గురై రోజువారీ కూలీ సూర్యనారాయణ మరణించడం జరిగింది. బాధితుడికి భార్య చదువుకుంటున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. పేదరికంలో ఉన్న బాధితుడి కుటుంబ పరిస్థితిని చూసి దాతలు ముందుకు వచ్చారు. మాధురి రెసిడెన్సీ వాసులు 2 లక్షలు, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి 15 వేలు, అల్వాల్ సిఐ 5 వేలు, మాజీ కౌన్సిలర్ సివై రాజు 5 వేలు ఇతరత్రా 8వేలు కలిపి సూర్యనారాయణ భార్యకు నగదు అందించారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్

**అల్వాల్, జూలై 19 ప్రభాతవార్త:** ప్రజావసరాలు మేరకు అభివృద్ధి కొనసాగుతుందని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లోతుకుంట లక్ష్మీనగర్‌లో కొనసాగుతున్న యుజిడి పనులను ఆమె పరిశీలించారు. నాణ్యత ఉండడంతో పాటుగా ఇచ్చిన సమయంలో లోపు పనులు పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టరును కోరారు. అనంతరం ఓల్డ్ అల్వాల్ కుమ్మర బస్తీలో పర్యటించిన శాంతి శ్రీనివాస్ రెడ్డికి స్థానికులు మంచినీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలను వివరించారు. సమస్యలు అన్నింటిని పరిష్కారం లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## 21 నుంచి శ్రీదేవి శాఖంబరి ఉత్సవాలు

**జూబ్లీహిల్స్, జూలై 19, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శ్రీదేవి శాకాంబరి ఉత్సవాలను ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. మూడు రోజుల పాటు పూజలు, అభిషేకాలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. ఈ శాకాంబరి అలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రతి రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## బోనం సమర్పించిన విజయారెడ్డి

**జూబ్లీహిల్స్, జూలై 19, ప్రభాతవార్త**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్‌లోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఖైరతాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**దుండిగల్, జూలై 19, ప్రభాతవార్త :** మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రంజిత్‌రెడ్డి కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒంగోలు ప్రాంతానికి చెందిన తూమటి వెంకట్‌రావు(36) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి దుండిగల్ సర్కిల్, మల్లంపేట్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో నివాసం వుంటున్నాడు. మల్లంపేట్‌లోని ప్రణీత్ ప్రణవ్ కన్‌స్ట్రక్షన్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. కాగా ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో వెంకట్‌రావు ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకొని పరిశీలించగా మృతుడి గదిలో లభించిన బ్యాగులో ఒక నాటు తుపాకీ, మూడు బుల్లెట్లు లభించాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో మృతుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా బావిస్తున్నారు. మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కాగా రియల్ సంస్థలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నటువంటి మృతుడి గదిలో తుపాకీ, బుల్లెట్లు లభించడం, ఘటనకు సంబంధించిన వివరాలు తెలపడంలో పోలీసుల జాప్యం, నిర్లక్ష్య వైఖరి వలన పలు అనుమానాలు కలుగుతున్నట్లు సమాచారం.